


Sivaji

YELAKALU KORIKINA KATHALU
Tanikella Bharani

First Edition : July 2015

© Tanikella Bharani

Price : Rs. 100/-
$ 5

Cover Painting & Inner Picturers by :
T. Sivaji, Rajendra, Gopi.
Title Letters & Caricature by
Shankar, Sakshi Daily

DTP :
Mummadi Hari

Designed by :
Chakra Printers, Tatipaka.
Mob. : 9866952350

Printed at :
Venu Graphics
Nallakunta, hyderabad - 44
Ph : 040-27605769, 9246332717

*For Copies :*

Tanikella Bharani
8-3-78/6, Soundarya Lahari,
Pragathinagar, Yousufguda
Hyderabad - 45

**కలుగులోంచి...**

**వెలుగులోకి తెచ్చిన...**

- కథకి నిలువెత్తు చిరునామా వేదగిరి కమ్యూనికేషన్స్ డా॥ వేదగిరి రాంబాబుగారికి

- శ్రీకాకుళం కథానిలయానికి...

- వి.వి.న.మూర్తిగారికి...

- బొమ్మలు వేసిన శివాజీకి, రాజేంద్ర, గోపీలకి...

- ఈ కథల్ని అప్పట్లో అచ్చువేసి పెట్టిన పత్రికలవారందరికీ...

- ఈ కథల్ని మొదట ఎలకలకి అప్పచెప్పినా... అచ్చులోకి తీసుకువచ్చే కృషి చేసినందుకు మా ఎమ్మెస్‌కి...

కృతజ్ఞతలు

**- భరణి**

# మిత్రవాక్యం

భరణితో పరిచయం 'అ, ఆ'ల నాటిది. ('అ'అంటే ఆయన అమృతవాణి'లో, 'ఆ'అంటే ఈయన 'ఆంధ్రభూమి'లో పనిచేసేనాటిదన్నమాట)

ఆ రోజుల్లో మధ్యాహ్నం లంచ్ అవర్లో ఆంధ్రభూమికెదురుగా వున్న కామత్‌లోగాని, సాయంత్రం అమృతవాణి దగ్గర్లో వున్న భారత్‌కేఫ్‌లోగాని తరచు కలుస్తుండేవాళ్ళం. మాతోబాటు తల్లావఝ్ఝల సుందరం, శివాజీ, ప్రతాప రవిశంకర్, రామచంద్రరావులాంటివాళ్ళు తోడై సాహిత్యచర్చలు జరిపేవాళ్ళం (కాదు–కాఫీల్తాగుతూ కబుర్లు చెప్పుకునేవాళ్ళు!)

భరణి కథల్ని ఆయన నోటివెంట ఆయన మాటల్తో, ఆయన హావభావాల్ని (చెప్పేటప్పుడు చేతుల్ని అటు ఇటు తెగతిప్పుతూ చెప్పేవాడు) గమనిస్తూ వినడం చాలా సరదాగా ఉండేది.

కథల్ని చిన్నవిగా, సూటిగా, స్పష్టంగా చెప్పడంతోబాటు సమాజ వికృతరూపాల్ని వ్యంగ్యంతో చీల్చిచెండాడుతూ, ముగింపు ఆలోచింపచేసేట్టుగా చెప్పగలగడం ఆయనకి బాగా చేతనైనవిద్య. అందుకే ఆయన కథలంటున్నా, ఆధునిక ప్రక్రియ లక్షణాలన్నీ ఉన్నాయి కాబట్టి నేను 'కథానిక' అనే అంటున్నాను. (కథ వస్తువు దానిని మలిచే తీరునిబట్టి ప్రక్రియ ఉంటుంది... కథలన్నీ కథానికలు కావుగాని కథానికలన్నీ కథలవుతాయనే విమర్శకుల మాటల్ని ఒడిసిపట్టుకున్నాడు. అదీ బడాయి!)

మధ్యతరగతంటే అన్నింటికీ అడ్జస్టయ్యే వాళ్ళనే రహస్యాన్ని చెబుతూ 'పొయ్యిలో పిల్లి' కథానికని 'గూట్లో పూజా పునస్కారం లేని దేవుడి విగ్రహంలా ఊరగాయ జాడీ... పొయ్యిలో మెరుస్తున్న కళ్ళతో పిల్లి! కుంపటి (గుండెలమీద) కాలేజ్‌కి బయల్దేరింది. నిజానికి ఆమెకు ఆకలి వేయడంలేదు. ఎందుకంటే ఇంటికి రాగానే ఒక్కసారి కళ్ళు మూసుకుంటుంది. అంతే! కలల్లో... పూలపడకల్లో... ప్రియుడి ఒళ్ళో...'అంటూ ముగిస్తారు. ఎంతటి చిన్న వాక్యాలు, పదునైన వాక్యాలు... పంచ్ వున్న వాక్యాలూ! కథానిక పూర్తవ్వడం ఆలశ్యం మెదడు వేడెక్కిపోతుంది ఆలోచనల్తో.... ఇంతకన్నా కథానికా ప్రయోజనం ఏముంటుంది చెప్పండి? కథానికా శీర్షికలలోకూడా గొప్ప వ్యంగ్యం... 'పొయ్యిలో పిల్లి, విషోదయం,

జూలీ లేచిపోయింది, కుమాతా నభవతి....!' (ఈయన ఇప్పుడీ కథానికలన్నింటినీ ఇలా వివరించడానికి పూనుకుంటాడా? మేము చదువుకుంటాంగా...? మాకు వదిలివేయవచ్చుగా...!)

కథానికల్ని వరసగా మీ ముందుంచే ప్రయత్నం చేయను (బ్రతికించావ్!), కాకపోతే ప్రతి కథ వెనుకా ఒక కథుంది. ఆ విషయాల్ని ఆయన ప్రతి కథకు ముందు 'ఈ కథ కమామిషు' అంటూ చెప్పారంటారా! సరె... సరె... ఆ విషయాల్ని మీరు చదువుకోవడానికే విడిచిపెట్టేయమందాం లెండి...!

మర్చిపోయాను – మూషికసాయమంటూ రచయిత రాసిన మాటల్ని మాత్రం నమ్మకండి! ఆయన అడపాదడపా రాసినవైనా... ప్రారంభదశలో రాసినవైనా... నాకు పట్టుబడలేదంటూ విరమించుకున్నానన్నా పట్టించుకోకండి! ఇవి పట్టున్న పదహారు (పదహారణాల తెలుగు) చిన్న కథలు... చెప్పేవి పెద్దవిషయాలు! లోకజ్ఞానం అంతంతమాత్రమంటూ లోకాన్ని ఘాటుగా, నీటుగా విమర్శించి, విశ్లేషించిన కథానికలు ఈ కథల్ని మొదట ఎలుకలకి అప్పజెప్పినా అచ్చులోకి తెచ్చే కృషిచేశారు ఎమ్మెస్ అన్నారు రచయిత. ఇది ఈ మాటల్ని రాస్తున్న రచయిత నిర్వాకాన్ని కప్పిపుచ్చడానికి చెప్పన మాయమాటలు! (నిజమే! అసలు ఈయనే ఈ కథల్ని ఎలకలకి అప్పజెప్పాడు. ఎమ్మెస్‌గారు తిరిగి వాటిని ఇలా మనముందుకు తెచ్చారు. వంట ఆయనదే, వడ్డిస్తున్నవారు మాత్రం ఈయన!)

ఎమ్మెస్‌గారితోపాటు నేను నాటి మా సాహితీమిత్రులు శివాజీ (అన్నట్టు ముందుమాటలో ఈయన గురించి చెప్పలేదు. ముఖచిత్రంతోబాటు లోపలి బొమ్మలూ ఈయనే వేసింది!) సుందరం, రవిశంకర్ లాంటివాళ్ళందరం నాటి రోజుల్ని నెమరువేసుకుంటూ, నేడు షష్టిపూర్తి సందర్భంగా మంచి స్నేహితుడు, మంచి సాహితీవేత్త, మంచి నటుడు, మంచి ఆధ్యాత్మికవేత్తయిన భరణికి ప్రేమతో ఆయన పువ్వులతో ఆయనకు అందిస్తున్న పుష్పగుచ్ఛం (ఇది ముందుమాట కాదండోయ్! ప్రచురణకర్తల స్పందన... మిత్రుల అభినందన!) ఆ శివుడు పరమభోళాశంకరుడు! మా అభీష్టాన్ని మన్నించి–భరణికి, ఆయన కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలిచ్చి, అండగా ఉండాలని కోరుకుంటూ...

మీ

**వేదగిరి రాంబాబు**

మిగతా సాహితీమిత్రులు

# మూషిక... సాయం !!

ముప్ఫైఏళ్ళక్రితం...!

నాకు చదువా పెద్దగా అబ్బలేదు!... బి.కాం. థర్డ్‌క్లాస్...
స్పోర్ట్స్....నిల్లు.... లోకజ్ఞానం అంతంత మాత్రం...
ఉద్యోగంలేదు... గుర్తింపులేదు... గౌరవం లేదు...!

బుర్ర 'పిశాచాల కార్ఖానా'లా ఉండేది!
అప్పుడు అడపా దడపా రాసిన కథలు...
రాసీ చింపేసీ !... చింపేసి రాసీ.... రాసి రంపాన పెట్టీ...
మొత్తానికి కొన్ని కథల్ని పోటీకి పంపా !
ఇంచుమించు పంపిన ప్రతికథకి... ఏదో ఒక బహుమతి!
ఆశ్చర్యంవేసీ... మరికొన్ని రాశాను... ఎందుచేతనో
నాకు 'కథ'పట్టుబడలేదు... ఇంక చాలనుకుని మానేసీ
కవితలూ... నాటకాలూ మొదలెట్టా!.... కథల్ని అటకెక్కించా!!

...రెండేళ్ళ క్రితం కవీ–కథకుడు ఎమ్మెస్. సూర్యనారాయణకి పాత కథలన్నీ ఇచ్చి 'ఒకసారి చెక్ చెయ్యి! ఎప్పుడో అజ్ఞానదశలో రాశా... చాలా అమెచ్యూర్డ్‌గా ఉంటాయ్!' అంటే వాడు వాటిని పారేశాడు! కొన్నాళ్ళకి... 'దొరికాయ్ కానీ చివర్లు ఎలుకలు కొట్టిపారేసాయ్ క్షమించు' అన్నాడు!

కొడితే కొట్టాయ్... అద్భుతమైన టైటిల్ని చేతిలో పెట్టాయ్.. అనుకున్నా...

**అవే... ఈ ఎలకలు కొరికిన కథలు...!**

ఏవీచేతకాని రోజుల్లో రాసినవి. చదివి అవతల పారేయండి !!



# ఇదీ దారి...


| | | |
|---|---|---|
| 1. | పొయ్యిలో పిల్లి | 11 |
| 2. | విషోదయం | 18 |
| 3. | జూలీ లేచిపోయింది! | 23 |
| 4. | కుమాతా నభవతి | 28 |
| 5. | ఇక్కడో ఆత్మహత్య జరుగుతోంది ! | 41 |
| 6. | ఇచ్చుట మానభంగములే జరుగును. | 52 |
| 7. | కనిపించనిరాగం | 59 |
| 8. | నక్కలున్నాయి జాగ్రత్త ! | 66 |
| 9. | కాయితం పడవ | 81 |
| 10. | క...స్త్రీ...మా...పా...ద... | 93 |
| 11. | అభిమానం మాత్రమే ! | 105 |
| 12. | మరణ శాసనం | 116 |
| 13. | కవితా ! ఓ కవితా !! | 121 |
| 14. | మొగుళ్ళకి మాత్రమే ! | 132 |

# 1

# పొయ్యిలో పిల్లి...



## ఈ కథ కమామీషు...

నేను మధ్యతరగతి వాణ్ణి. ఏడుగురు అన్నదమ్ములం పెద్ద సంసారం మానాన్నది. మధ్యతరగతంటే చాలీచాలకపోవడం. రోజూ చద్దన్నమేనా? అందులో పెరుగుంటే బాగుండును! ఆల్టర్‌చేసిన బట్టలేనా? ఈ పండక్కయినా కొత్తబట్టలుంటే బాగుణ్ణు. ఎప్పుడూ డొక్కుసైకిలేనా? వెస్పాస్కూటరుంటే బాగుణ్ణు.

నిజానికి అవన్నీ ఉన్నా రెండుమూడు రోజులు బాగుంటుందంతే! మళ్ళీ మనసు పులిహోర వైపూ, సూటూబూటూవైపూ, కారువైపూ లాగుతుంది! ఆశకంతే ఉందీ! అలాకిందాకాక పైనాకాక త్రిశంకు స్వర్గంలో వేళ్ళాడే జాతే మధ్యతరగతి! ఇక్కడ కష్టాలకన్నా, ఊహించే కష్టాలెక్కువ! సుఖాలకన్నా భ్రమలెక్కువ! విచిత్రంగా పల్లకీలో తాను కూర్చుంటూ తనే మోసుకుంటూ వెళ్ళిపోతాడు! బరువు తగ్గదూ... దూరం తెమల్దు!

కళ్ళుతెరచి చూస్తే మన పక్కనుంచే ఎద్దుల్ని మోసుకుంటూ వెళ్ళేవాళ్ళు ఏనుగుల్ని మోసుకుంటూ వెళ్ళేవాళ్ళు... గాడిదల్ని మోసుకుంటూ వెళ్ళేవాళ్ళని చూస్తే పల్లకీమోసే మనమే బెటరనిపిస్తుంది.

(మీకో రహస్యం చెబుతా! మధ్యతరగతంటే అన్నింటికీ
అడ్జస్టయిపోయేవాడు దట్సాల్!)





**ఇం**దు"నొచ్చు"పాత్రలు

గుమస్తా

చిరుతపులి

కుంపటి

గ్రాడ్యుయేట్ టోపి

పందికొక్కు

మొసలి

....

తెల్లారకపోతే బావుణ్ణు! గుమస్తా తెల్లారగట్ట నాలుగ్గంటలనించీ ఇది నలభయ్యోసారి అనుకోవటం చచ్చినట్టు తెల్లారుతుందని తెలిసి గూడా అలా గొణుక్కుంటూనే వున్నాడు.

గోడ గడియారం నిముషాల కప్పల్ని టక్... టకా మింగేస్తోంది! భళ్ళన తెల్లారింది.

గుమస్తా గుండె ఒక్కక్షణం ఆగి మళ్ళీ కొట్టుకోవడం ప్రారంభించింది. వొళ్లంతా జ్వరం వచ్చేసినట్టు వొచ్చేస్తుంది! చిరతపులి అవును ఇవాళ ఆఖరిరోజు – ఇవాళ తెల్లారేసరికి మూడు వందలూ వడ్డీతో సహా కట్టకపోతే చిరతపులి కర్ కరా కర్ కరకరా నమలిపారేస్తుంది !

దుప్పటి మొహంమీదకి లాక్కుని వొణికిపోతున్నాడు గుమస్తా పెళ్ళాం లేచింది. పెద్ద కడుపుతో పసుపు కొమ్మని పూడ్చి పేన్నీళ్ళు చల్లి. స్టౌ వెలిగించి కాఫీనీళ్ళు పడేసింది.

పక్కన పొయ్యిలో పిల్లి !







అది వారంరోజులుగా అక్కడే తిష్ట వేసింది. కుంపటి లేచింది (ఈవిడ గుమస్తాగారి కూతురు) రాత్రంతా తలకింద నలిగిపోయిన ప్రేమ నవలని ఎవరూ చూడకుండా సొరుగులోకి తోసేసి బొగ్గు ముక్కని బుగ్గనెట్టుకుని పెరట్లోకి వెళ్లింది.

గ్రాడ్యుయేట్ టోపీ (గుమస్తాగారి పుత్రుడు) బొంత కింద కలలు నేస్తున్నాడు ఉద్యోగం... మొదటి జీతం మందుపార్టీ, స్కూటర్ వెనక్కాల అమ్మాయి... అమ్మాయి... మెడమీద నల్లి కుట్టింది.

కలల పట్టుకుచ్చులన్నీ... అలా అలా గాల్లో తేలిపోయాయ్... మళ్ళీ రాత్రి కళ్ళల్లో గానీ తేలవ్ !... గుమస్తా మెల్లిగా లేచాడు....

మొహం చెక్కతో చేసినట్టుంది.... కళ్ళు గాజుగోళాల్లా వుంటాయ్. కళ్ళ వెనక్కాల గ్యాలన్లకొద్దీ కన్నీరు!... పెదాల మీద నవ్వు తెంపేసుకుని కొన్నేళ్ళయింది. అందుకే ఎప్పుడైనా నవ్వుదామని ప్రయత్నించినా నవ్వురాదు... వచ్చినా అది నవ్వు కాదు! వొచ్చేస్తుంది ఇంకో గంటలో అవును వొచ్చేస్తుంది చిరతపులి!

“కాఫీ!” అంది... భార్య భారంగా, గుమస్తాకి “అమృతం” అన్నట్టు వినిపించి చెయ్యిజాపాడు ఇత్తడిగ్లాసులో గోధుమరంగు కాఫీ దాన్నిండా నల్లని పంచదార పసుపచ్చ రేషన్‌కార్డు రెండు కిలోమీటర్లు పొడుగు క్యూ తన నెత్తురు కళ్లు మూసుకో! అంతా అంధకారం ఎంతబావుందో ఏమీ తెలిట్లేదు వెచ్చటి కాఫీ గొంతులోకి పోతుంటే భలేబావుంది.

గుమస్తా తన్మయత్వంలో వున్నాడు... ఏవీ వినపట్టంలేదు... ఏమీ కనపట్టం లేదు.

బాత్‌రూమ్‌లో బూతుపాట! పైకి వినపడకుండా గుండెల్లో గట్టిగా పాడేసుకుంటో కళ్ళు మూసుకుని నీళ్ళోస్కుంటోంది కుంపటి కమ్మటి కలలు... ముద్దులు. కావలింతలు, సెక్సూ అన్నీ సబ్బునురగతో కలసి మోరిలోకి పోతున్నాయ్.

ఎంత చక్కటి వొళ్ళు తనది ఎంత పెద్ద కళ్ళు తనవి. ఎంత మంది చూస్తుంటారు తన్ను. కానీ ఒక్క వెధవా పెళ్ళి చేసుకోడేం. ప్రతివాడు ముట్టుకుంటాననేవాడేగాని కట్టుకుంటాననడేవాడేడీ!.... తన అందం తన



వయసు... అంతా అలా కరిగి...కరిగి పోవాల్సిందేనా

గ్రాట్యుయేట్ టోపీ లేచాడు... ఆవలించి బైటకొచ్చి ఎండలో కూర్చున్నాడు వేళ్ళని వెచ్చటి ఇసకలోదొనిపి ఆలోచిస్తున్నాడు వాడి మొహం అచ్చం నలిగిపోయిన ఎంప్లాయిమెంటు కార్డులాగుంది.

వాడినవ్వు అచ్చం వెర్రాడి నవ్వులా వుంది!

ఇంటిల్లాలు స్నానంజేసి పూజ్యేసుకుంటోంది.... (వొంట ఎలాగా చెయ్యలేదు గనక)

అక్కడ ఎంత మంది దేవుళ్ళు
చాలా వెరైటీ దేవుళ్ళు
దైవాంశ గలవాళ్ళమనుకునేవాళ్ళు... అందరి మొహాలమీదా ఎర్రగా కుంకం.

డేంజర్ డేంజర్ని, సూచిస్తోన్నట్టు.

గుమస్తా గుండెల్లో ముక్కోటి (లేటెస్ట్ స్టాటిస్టిక్స్ ప్రకారం ఎంతమందో వాడికి తెలీదు) దేవతలకి... శతకోటి నమస్కారాలు పారేస్తున్నాడు.

బాబూ చిరతపులిని రాకండా చెయ్యండి !

ఏ దేవూడూ రెస్పాన్సివ్వలేదు !

ఏదో జంతువొస్తున్న శబ్దం !... గుర్... కర్ కర్ అంటో... గుమస్తాగుండె గిలగిలా గిల్గిలా కొట్టుకుంటోంది!

వొచ్చేసింది చీటా... చీటా వొచ్చేసింది.... తనని తినేస్తుంది!... బాబోయ్ రక్షించండి !

గజేంద్ర మోక్షంలో ఏనుక్కన్నా గొప్పగా గట్టిగా బాధగా, కసిగా అరిచాడు.

అల వైకుంఠ పురంబులో ఏ మూల సౌధంబో తెలీక ఆ కేక వెతుక్కుంటోంది.







అంతా నిశ్శబ్దం వూపిరి పీల్చని మౌనం !

వొచ్చింది! చిరతపులికాదు! పందికొక్కు

“ఏవయ్యా ఇంటద్దె కట్టి ఎన్ని రోజులయిందిరా” (దానికి వ్యాకరణం రాదు)

పందికొక్కు అరుస్తోంది !

గుమస్తా నరాల్లో రక్తం స్థంభించింది !

కడుపులో పిండం గిర... గిరా... తిరుగుతోంది !

కుంపటి జడేసుకుంటోంది

టోపీ... గడ్డం గోక్కుంటున్నాడు.

కడుపు తల్లి – తరుక్కుపోయేలా ఏడుస్తోంది .

పందికొక్కు అరుస్తోనే వుంది.

“సాయంత్రం లోపల అద్దెకట్టే సరే లేదా... (కలగు) ఖాళీ చెయ్యండి” అని పెంకులు ఎగిరేలా అరిచాడు... ఇంటికప్పు మీదున్న రెండుపెంకులూ రాలి కింద వడ్డాయి...

కుంపటికేసి వోరగా... టోపీకేసి కోరగా చూసి...

రయ్!న వెళ్ళిపోయింది పందికొక్కు...

పొయ్యిలో పిల్లి... ముత్తుడుచుకుంది !

గుమస్తా హాపీగా ఫీలయ్యాడు... అమ్మయ్య! ఎంత రిలీఫ్... సాయంత్రానిక్కదా... చూద్దాం...

కుంపటికేసి చూశాడు గుమస్తా !

కన్నెగంపలో కుంపటి...

“ఏమి సేతురాలింగా... ఏమి సేతూ...” రేడియో... గోలెడ్తోంది పాపం!...



అమ్మా కాలేజీకి టైమయ్యిందే" కుంపటి కేక.

"అంతారండి వొడ్డించేస్తాను" (అలవాటు ప్రకారం అనేసి నాలి కొరుక్కుంది ఇల్లాలు).

"ఏం వొడ్డించనూ... పాపిష్టిదాన్ని... కట్టుకున్న మొగుడికీ కన్న పిల్లలకీ కడుపునిండా ఇంత తిండి కూడా పెట్టుకోలేకపోతున్నాను..." కొంగు అంచులు కన్నీళ్లు కారుస్తున్నాయి. ఒక్కసారి కలయజూసింది కొంపని.

అంతా పాడుబడ్డ గుడిలావుంది.... గిన్నెలనిండా దుమ్ము. గూట్లో పూజా పునస్కారంలేని దేవుడి విగ్రహంలా వూరగాయజాడీ !...

పొయ్యిలో మెరుస్తున్న కళ్ళతో పిల్లి !

"సరే నేను కాలేజీకెళ్తున్నా..." కుంపటి బయల్దేరింది. నిజానికి కుంపటికి ఆకలి వేయట్లేదు.... ఎందుకంటే బైటకురాగానే ఒక్కసారి కళ్ళు మూసుకుంటుంది. కలల్లో... పూలపడవల్లో... ప్రియుడి వొళ్ళో







**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Yelukalu+Korikina+Kathalu**

* * *